క్లుప్తంగా

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో బిగ్ హెల్ప్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

టెక్కలి: మండలంలో తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్టడీ మెటీయియల్, పెన్నులు, నోట్ బుక్స్, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. బిగ్ హెల్ప్ డైరెక్టర్ ఆర్.రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.కృష్ణారావు వీటిని పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.విద్యావతి, బి.లత, జె.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు ఉన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



తిర్లంగి గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

టెక్కలి: పశువులకు సీజనల్‌గా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు కచ్చితంగా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని పశు సంవర్ధక శాఖ ఏడీ జి.రఘునాథరావు సూచించారు. మంగళవారం టెక్కలి మండలంలోని పలు గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువ్యాధుల నివారణ కోసం ఉచితంగా అందజేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ఎం.ధనుంజయ, ఎ.ప్రసాదరావు ఉన్నారు.

తహసీల్దార్, ఎంపీడీవోలను కలిసిన ఎంపీపీ



తహసీల్దార్ వెంకటరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ బోర పుష్ప తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: నూతనంగా విధుల్లోకి చేరిన ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు, తహసీల్దార్ ఎస్. వెంకటరావును ఎంపీపీ బోర పుష్ప మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అధికారులుక పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. మండలాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, సంతోష్ మండలా, కృష్ణారెడ్డి, ఇసురు యాదవరెడ్డి ఉన్నారు.

ఆదివాసీల సంక్షేమానికి చర్యలు



గ్రామసభలో అధికారులు, నాయకులు

కంచిలి: ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఎంఈఓ-2 కె.చిట్టిబాబు తెలిపారు. బొగాబెణి పంచాయతీ పరిధి రంగుమటియా గ్రామంలో మండల పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం పీఎం జన్‌మన్ పథకం గ్రామసభను స్థానిక సర్పంచ్ గణప సింహాచలం అధ్యక్షతన నిర్వహించారు. గిరిజనులకు పీవీటీజీ సంఘాల సహకారంతో ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించారన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు, ఉపాధిహామీ ఏపీవో బి.ధనుంజయ, వీఆర్వో బి.హర్షవర్ధన్ పాల్గొన్నారు.

మెడికల్ టెక్నీషియన్లకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న ఈఎంటీలు

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి ఆవరణలో 108 వాహన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈఎంటీలకు యునైటెడ్ కింగ్డమ్ మాడ్యూల్ అనుగుణంగా శిక్షణ అందించారు. జిల్లా ఏఈఎంఎస్ మేనేజర్ హరిప్రసాద్, ఓఈ జగన్నాథరావు పర్యవేక్షణలో ఆన్ జాబ్ ట్రైనర్ నెయ్యిల కృష్ణ అవగాహన కల్పించారు. అత్యవసర మెడికల్ వైద్య సేవలు, ప్రథమ చికిత్స, మందులు అందించే విధానాన్ని వివరించారు. టెక్కలి, పలాస, శ్రీకాకుళం డివిజన్లలో పనిచేస్తున్న సుమారు 30 మంది ఈఎంటీలు పాల్గొన్నారు.



వైద్యసిబ్బంది రక్షణ ప్రభుత్వాలదే..

ప్రజలకు, రోగుల ప్రాణాలు కాపాడేందుకు వైద్యసిబ్బంది శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. వీరి విధినిర్వహణలో రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది. రాత్రివేళల్లో విధులు నిర్వహించే మహిళా సిబ్బంది కొన్ని సందర్భాల్లో రోగులు, వారి కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి వాటిపై ప్రభుత్వం దృష్టిసారించి పటిష్ట భద్రత కల్పించాలి.

-ఎల్.సంధ్య,
స్టాఫ్‌నర్స్, సీహెచ్‌సీ, ఇచ్ఛాపురం



అలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలుపై జరిగిన సంఘటన దేశ వ్యాప్తంగా సంచలనం కలిగింది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేకమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలి. ఇటువంటి సంఘటనల్లో తక్షణమే న్యాయం జరగాలి. ప్రజల కోసం పని చేస్తున్న తమకు రక్షణ అవసరం.

-రేణుక, స్టాఫ్ నర్స్,
జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, టెక్కలి



జాడలేని నీటి నాణ్యత పరీక్షలు!

- విజృంభిస్తున్న వ్యాధులు
- కలుషిత నీరే జనానికి దిక్కు
- నీటి నాణ్యతపై కానరాని అవగాహన కార్యక్రమాలు

టెక్కలి: వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతోపాటు అడపా దడపా కురుస్తున్న వర్షాలతో వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఒక వైపు పారిశుధ్య లోపంతో ప్రాణాంతకమైన రోగాలు పంజా విసురుతుండగా.. మరో వైపు కలుషిత నీరు తాగడంతో జనం రోగాల బారిన పడుతున్నారు. ప్రధానంగా ప్రజలు వ్యాధుల బారిన పడతానికి కలుషిత నీరే కారణం. అయితే గ్రామాల్లో నీటి నాణ్యత పరీక్షలు, నీటి నాణ్యతపై అవగాహన కార్యక్రమాల జాడే లేదంటూ ప్రజలు బాహాటంగా విమర్శలు చేస్తున్నారు. వాస్తవానికి సీజనల్‌గా వ్యాధులు ముసురుతున్న నేపథ్యంలో వైద్య, ఆరోగ్య సిబ్బందితో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సైతం గ్రామాల్లో పర్యటిస్తూ నీటి నాణ్యతపై విస్తృతంగా అవగాహన చేయాల్సిన ఆవశ్యకత ఉంది. టెక్కలి నియోజకవర్గంలో టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, సంతబొమ్మాళి మండలాల్లోని పంచాయతీల్లో ఇటువంటి పరిస్థితి లేదనే విషయానికి విజృంభిస్తున్న వ్యాధులే నిదర్శనంగా చెప్పాలి.



టెక్కలిలో రక్షిత పథకం నుంచి సరఫరా జరుగుతున్న రంగు మారిన నీరు



నీటి నాణ్యత పరీక్ష కిట్లు

15 రకాల నీటి పరీక్షలు..

ప్రస్తుతం వ్యాధులు ముసురుతున్న నేపథ్యంలో నీటి నాణ్యతపై సుమారు 15 రకాల పరీక్షలు నిర్వహించాలి. మల్టీ పారామీటర్ వాటర్ క్వాలిటీ ఫీల్డ్ టెస్ట్ కిట్లు (ఎఫ్‌టీకే) తో నీటిలో పీహెచ్, ఆర్సెనిక్, ఫ్లోరైడ్, నైట్రేట్, క్లోరైడ్, హార్డ్‌నెస్, ఐరన్ తదితర శాతాన్ని పరీక్షించి ఆయా నీటిలో ఎటువంటి తేడాలు ఉంటే అక్కడ ప్రజలకు అప్రమత్తం చేయాలి. అయితే గ్రామాల్లో ఇంజినీరింగ్ సహాయ సిబ్బంది ఇటువంటి పరీక్షలు చేస్తారంటూ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు తప్పా క్షేత్ర స్థాయిలో ఎటువంటి పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఉదాహరణకు టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో సమగ్ర రక్షిత మంచి నీటి పథకం నుంచి రోజూ రంగు మారిన కలుషితమైన నీరు సరఫరా జరగుతోంది. మరో దిక్కు లేక ఆ నీటినే ప్రజలు వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టణ, గ్రామాల్లో పటిష్టంగా నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి కలుషితమైన నీటి వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



రంగు మారిన ఈ నీటినే సీసాల్లో వేసుకుని వినియోగిస్తున్న స్థానికులు

గోకుల నందన..



టెక్కలి: నృత్యం చేస్తున్న యువతులు



కవిటిలో పూజలు చేస్తున్న భక్తులు

టెక్కలి: గోకుల నందన గోపాల అంటూ మంగళవారం టెక్కలిలో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక పట్టుమహదేవి కోనేరు గట్టుపై ఉన్న వైభవ వేంకటేశ్వర ఆలయ సన్నిధిలో జన్మాష్టమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలతో యువతీ యువకులు అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే సంబరాల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. వైష్ణవ ఆలయాల్లో జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, దీపాలంకరణ సేవలు చేశారు. సాయంకాలం గోధూళివేళలో చిన్నికృష్ణుని ఉయ్యాలసేవలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని జోలపాటలతో అలరించారు

మహిళలకు అండగా 'వన్‌స్టాప్ సెంటర్'

కంచిలి: ఆపద సమయాల్లో మహిళలను ఆదుకొనేందుకే వన్‌స్టాప్ సెంటర్‌ను ప్రభుత్వం ప్రారంభించిందని ఇచ్ఛాపురం ఎమ్మెల్య బెందాళం అశోక్ అన్నారు. దీనిపై మహిళలు, విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మండలంలోని జాడుపూడి కాలనీలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం ఆవరణలో ప్రిన్సిపాల్ బి.రజనీకుమారి అధ్యక్షతన పీఎఫ్‌వో రేణుకారాణి, సోషల్ కౌన్సిలర్ ప్రియదర్శినిల నేతృత్వంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధులు ఈవ్ టీజింగ్, చైల్డ్ సెక్సువల్ క్రైమ్స్, సైబర్ క్రైమ్, ఉమెన్ ట్రాకింగ్ మొదలైన ఆకృత్యాల నుంచి ఎలా బయట పడాలనే విషయాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడారు. వన్‌స్టాప్ సెంటర్ ఆపద సమయంలో ఆపన్నహస్తం అందిస్తుందన్నారు. ఎటువంటి స్థితిలోనైనా ఆపద కలిగినట్లైతే 181, 1098, 112 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసినట్లయితే సహాయం అందుతుందని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పిలక చిన్నబాబు, మురపాల ధర్మారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కాశీబుగ్గ: సెప్టెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని కేసుల నుంచి ఉపశమనం పొందాలని పలాస ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన అధికారులతో అదాలత్ నిర్వహణపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అన్నిశాఖల అధికారులు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు విశ్వేశ్వరరావు, సెక్రటరీ వెంకటరావు, జాయింట్ సెక్రటరీ అనిల్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఘని, కోశాధికారి రవి, న్యాయవాదులు ప్రభాకర్, నారాయణ, కాళిదాసు, సుధారాణి, ఉషారాణి, చిట్టి బాబు, సీసీ నారాయణ, శ్రీను, భద్రం, ఎంపీడీవో రమేష్ నాయుడు, పలాస, వజ్రపుకొత్తూరు తహసీల్దార్లు ఈశ్వరమ్మ, సత్యం, నిరంజన్‌రావు, గిరిబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి ప్రసన్నలత

8న బొడ్డపాడులో కార్మిక సమాఖ్య మహాసభలు

వజ్రపుకొత్తూరు రూరల్: పలాస మండలం బొడ్డపాడులో వచ్చే నెల ఎనిమిదో తేదీన నిర్వహించనున్న ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ అధ్యక్షులు దేవాడ నారాయణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చ దుర్యోధన కోరారు. మహాసభల కరపత్రాలను కొండపల్లి గ్రామంలో మంగళవారం ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభకు పలువురు వక్తలు హాజరై ప్రజా సమస్యలు, చట్టాలపై ప్రసంగిస్తారన్నారు. ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కారి పురుషోత్తం, మురిపింటి షణ్ముఖరావు, జి.కుర్మారావు, ఎం.జోగారావు ఉన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆర్టీసీ సెక్యూరిటీ అధికారికి సేవారత్న అవార్డు

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ సెక్యూరిటీ అధికారిగా పనిచేస్తున్న గురుగుబెల్లి రామ్మోహనరావుకు అరుదైన గౌరవం దక్కింది. తోటి సిబ్బందిని గౌరవించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ విశాఖలోని పౌర గ్రంథాలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్‌కాలం జాతీయ సేవా రత్న అవార్డును రామ్మోహనరావుకు నిర్వాహకులు ప్రదానం చేశారు. చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, యూఎస్‌ఏకు చెందిన డేస్ప్రింగ్ ఇంటర్నేషన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ అమోస్ జెమ్స్, సినీ నిర్మాత గుప్తా, డాక్టర్ వైఎస్ చిన్నారావు, జి.దామోదరరావు వంటి ప్రముఖుల చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, తోటి సిబబంది రామ్మోహనరావును అభినందించారు.



రామ్మోహనరావుకు అవార్డును ప్రదానం చేస్తున్న దృశ్యం

ఆశ్రమాల్లో తనిఖీలు

కాశీబుగ్గ: పలాసలోని అనాథ ఆశ్రమం, లలిత చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమాన్ని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ సంచాలకులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం మంగళవారం సందర్శించింది. వజ్రపుకొత్తూరు మండలంలోని గరుడభద్రలో ఉన్న ఓ ఆశ్రమాన్ని కూడా తనిఖీ చేశారు. అనుమతులు లేని వాటిపై చర్యలకు సిఫార్సు చేస్తామని ప్రత్యేక బృందం సభ్యులు తెలిపారు. ఆశ్రమాలను సందర్శించిన కమిటీలో జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ బి.వి.రవికుమార్, డీసీపీ కె.వి.రమణ, స్థానిక సీడీపీవో వై.లావణ్య, పీవోఐసీ మెట్ట మల్లేశ్వరరావు ఉన్నారు.

ఆరోగ్యంపై దృష్టిసారించాలి

కాశీబుగ్గ: ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టిసారించాలని పలాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి అన్నారు. కళాశాల మైదానంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది క్రీడా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మెరుగైన ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ రోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలన్నారు. అందరికీ వ్యాయామంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మధు, ఫిజికల్ డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ గణపతి, ప్రసాద్, కోదండం, రాజేష అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, కళాశాల సిబ్బంది

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతికి సంతాపం

కాశీబుగ్గ: మందస మండలం భైరిసారంగిపురం పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రట్టి లింగయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ శ్రేణులు, అభిమానులు గ్రామానికి చేరుకొని లింగయ్య మృతదేహానికి నివాళులర్పిచారు. ఈయన మృతిపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మందస ఎంపీపీ డొక్కిరి దానయ్య లింగయ్య, ఎంపీటీసీ సభ్యుడు మట్ట షణ్ముఖరావు, పార్టీ నాయకులు మురపాల నారాయణ, బేపల చిన్నారావు, పితాతోలి, కొత్తపల్లి, సిద్ధిగాం సర్పంచ్‌లు చింతాడ గణపతి, సేనాపతి దివ్య, రమణ, మాజీ సర్పంచ్ బాడ జగన్నాయకులు, సేనాపతి మురళి సంతాపం తెలియజేశారు.

సక్రమంగా స్కూల్ గేమ్స్

టెక్కలి: వచ్చే నెల తొమ్మిదో తేదీ నుంచి మండల స్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్‌ను సక్రమంగా నిర్వహించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించాలని మండల విద్యాశాఖాధికారులు డి.తులసీరెడ్డి, డి.చిన్నారావు కోరారు. స్థానిక మండల విద్యా శాఖ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొమ్మిదో తేదీన బూరగాంలో కబడ్డీ, 10న లింగాలవలసలో వాలీబాల్, 11న పోలవరంలో ఖోఖో, 12న టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బ్యాడ్మింటన్, టెన్నీకాయిట్ తదితర పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ, మండల స్థాయి స్పోర్ట్స్ ఇన్‌చార్జిలు బి.నారాయణరావు, కె.కె.రామిరెడ్డితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు

హెచ్‌ఐవీపై అవగాహన కల్పించాలి

ఇచ్ఛాపురం: హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలని యూపీహెచ్‌సీ వైద్యులు బి.శ్రీకన్య వైసీబీ ప్రివెన్సన్ యూనిట్ ట్రక్కర్స్ ప్రతినిధులు, ఆశ కార్యకర్తలకు సూచించారు. మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురం యూపీహెచ్‌సీ ఆవరణలో ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ వారి సహకారంతో మీకు తెలుసా-ఐఈసీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. హెచ్‌ఐవీపై ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైసీబీ-ట్రక్కర్ ప్రాజెక్టు ఎడ్యుకేటర్ వై.రవికుమార్, సీహెచ్ కేశవరావు, ఆర్.కుమారి, కె.శాంతికుమారి, బి.యర్రమ్మ పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో డాక్టర్ శ్రీకన్య తదితరులు

చెరువులోకి గంబూషియా చేపలు విడుదల



కంద్రవీధి చెరువులో చేపపిల్లలను విడిచిపెడుతున్న అధికారులు



కంచిలి: కర్తలి చెరువులో చేపపిల్లలను విడిచిపెడుతున్న అధికారుల

టెక్కలి: మలేరియా దోమల నివారణ కోసం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పలు చెరువుల్లో గంబూషియా చేప పిల్లల్ని విడ్చిపెట్టారు. ఏఎంవో శ్రీకాంత్, సబ్ యూనిట్ అధికారి జి.కె.రావ్, హెల్త్ అసిస్టెంట్ బి.చంద్రశేఖర్, డి.రామ్‌ప్రసాద్ నేతృత్వంలో పట్టణంలోని పట్టుమహదేవి కోనేరు, పిల్లల బంద, ఊర చెరువు, పాత్రుని కోనేరులో చేపల్ని విడిచిపెట్టారు. మలేరియా దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు గాంబూషియా చేపపిల్లల్ని విడిచి పెట్టామని అధికారులు వెల్లడించారు.

గంబూషియా చేపలతో దోమల నివారణ

కంచిలి: జ్వరాల ఉద్ధృతికి కారణమైన మలేరియా దోమల నివారణ కోసం గంబూషియా చేప పిల్లలను చెరువుల్లో విడిచి పెడుతున్నట్టు జిల్లా మలేరియా కన్సల్టెంట్ అధికారి ఎల్.శ్రీకాంత్ అన్నారు. సోంపేట సబ్‌డివిజన్ అధికారి నల్లాన లక్ష్మీనారాయణతో కలిసి కంచిలి, సోంపేట మండలాల పరిధిలోని పలు చెరువుల్లో చేప పిల్లలను మంగళవారం విడిచిపెట్టారు. ఈ చేపలు చెరువుల్లో వృద్ధి చెందుతున్న దోమల లార్వాలను తిని తద్వారా దోమల ఉధృతిని వాటి సంతతిని తగ్గిస్తాయని తెలిపారు. కంచిలి మండల పరిధిలో బూరగాం, గోకర్ణపురం, జలంత్రకోట, మఠం సరియాపల్లి, అంపురం, కర్తలి, మఠం కంచిలి, సోంపేట మండలంలో జింకిభద్ర, పలాసపురం చెరువుల్లో గంబూషియా చేపపిల్లలను విడిచిపెట్టినట్లు లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక వైద్య సిబ్బంది, నేతలు పాల్గొన్నారు.

నూతన పింఛన్ విధానం వద్దు

కోటబొమ్మాళి: ఉపాధ్యాయులకు నూతన పింఛన్ విధానం ఆమోదయోగ్యంకాదని, జీవో నంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా కన్వీనర్ గొండు నారాయణరావు అన్నారు. కోటబొమ్మాళిలో సంఘ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు జీవో నంబర్ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నూతన పింఛన్ విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీన అన్నిమండల కేంద్రాల్లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రతినిధులు వై.వాసుదేవరావు, సామ సంజీవరావు, ఆనందరావు, మన్మథరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణరావు

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

టెక్కలి: పాత పెన్షన్ విధానం అమలు చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని యూటీఎఫ్ జిల్లా, మండల నాయకులు కె.దాలయ్య, పి.గణపతిరావు, టి.వైకుంఠరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేయకుండా యూనిఫైడ్ పెన్షన్ స్కీంను తీసుకురావడాన్ని ఖండించారు. ఓపీఎస్ కంటే యూపీఎస్ ఎంతో మేలు అని అంకెల గారడీ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీఎస్ పెన్షన్ పథకాన్ని ఎట్టి పరిస్థితిల్లో అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే ఇటువంటి విధానంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. దీనికి నిరసనగా ఈ నెల 30వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు టెక్కలిలోని ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సోంపేట ఈవోగా శాంతికుమారి



సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీ ఈవోగా మల్లా శాంతికుమారి నియమితులయ్యారు. ఈమె త్వరలో విధుల్లో చేరనున్నట్లు ఉత్తర్వులు అందాయని ఎంపీడీఓ బి.వెంకటరమణ మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో డీపీఆర్‌లో రీసోర్స్ పర్సన్‌గా విధులు నిర్వహిస్తున్న శాంతికుమారి పదోన్నతిపై సోంపేట ఈవోగా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ



రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గ జేసీఎస్ బూత్ కన్వీనర్ రాంపత్ని చిట్టిబాబు తండ్రి రామ్మూర్తి ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులను కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన స్వర్ణభారతి విద్యాసంస్థల అధినేత చాట్ల తులసీదాస్‌లు కమలాయిపుట్టుగకు మంగళవారం వెళ్లి పరామర్శించారు. రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ ఉన్నారు.

సత్ప్రవర్తనపై విద్యార్థులకు అవగాహన

కాశీబుగ్గ: విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని అధికారులు అన్నారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రామన్ని నిర్వహించారు. ఇటీవల పాఠశాలకు చెందిన ఓ విద్యార్థినిపై.. అదే పాఠశాలకు చెందిన విద్యార్థి అసభ్యకరంగా ప్రవర్తించినట్టు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ చేశారు. ఎంపీడీవో రమేష్ నాయుడు, మహిళా ఏఎస్ఐ రేణుకరాణి, సోషల్ కౌన్సిలర్ ప్రియదర్శిని, వైద్యులు సింగూరు చైతన్య, కాశీబుగ్గ ఏఎస్ఐ సంజీవరావు ఇందులో పాల్గొన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తోటి విద్యార్థులతో, సమాజంలో ఎలా నడుచుకోవాలో వివరించారు. పాఠశాల హెచ్ఎం చిన్నంనాయుడు ఉన్నారు.